# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను



http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 213 శనివారం 10 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# నేడే బడ్జెట్



## బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- నేడే మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ బడ్జెట్
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి శాసనసభ ఆమోదం
- బడ్జెట్‌కు ఆమోదం తెలుపనున్న కేబినెట్
- 11న విరామం.. 12న అసెంబ్లీ ఉభయ సభల్లో బడ్జెట్‌పై చర్చ
- ఎలాంటి ప్రతిపాదనలు ఉండవు. కేవలం ఖర్చులు మాత్రమే ఉంటాయి.
- ప్రభుత్వ కార్యకలాపాలు, శాఖల నిర్వహణ, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ పంపిణీ సాఫీగా సాగేందుకు ఓటాన్ అకౌంట్


-3లో


*రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను శనివారం (10న) అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది. 11న విరామం ఇచ్చి.. 12న అసెంబ్లీ ఉభయ సభల్లో బడ్జెట్‌పై చర్చించనున్నారు. 13న బడ్జెట్‌ను ఆమోదించి, ఇరు సభలను వాయిదా వేయనున్నారు. ఈ మేరకు శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిల అధ్యక్షతన వేర్వేరుగా సమావేశమైన 'బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)'సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నారు.*



## ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం

- ఈ కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- నాలుగు వారాలు సమాధానం చెప్పాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి , ప్రతివాదులను సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు
- నేటి తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి.. 2015లో టీడీపీలో ఉండగా ఈ కేసు నమోదు

ఢిల్లీ

ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాలు సమాధానం చెప్పాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి , ప్రతివాదులను సర్వోన్నత న్యాయస్థానం నోటీసుల్లో పేర్కొంది. -మిగతా3లో

## కలెక్షన్లు, సెలక్షన్లు, ఎలక్షన్లు
# బీఆర్ఎస్ తీరు

- తన పార్టీ ఎమ్మెల్యేలు నన్ను కలిస్తే కేసీఆర్ అనుమానిస్తున్నారు: రేవంత్ రెడ్డి
- నియోజకవర్గ పనుల కోసం కలిసేందుకు వస్తే ఎందుకు కంగారుపడుతున్నారు? అన్న సీఎం
- త్వరలో గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటన
- అమరులవడమో... హక్కులు సాధించడమో.. ఢిల్లీలో ధర్నా చేయాలని సూచన
- త్వరలోనే గ్రూప్ 1.. వయోపరిమితి 46 ఏళ్లు
- రాష్ట్ర గీతంగా 'జయజయహే తెలంగాణ'
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



హైదరాబాద్

బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, అందుకే ఆ పాలనను ప్రజలు తిరస్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శుక్రవారం రేవంత్ అసెంబ్లీలో మాట్లాడారు. 'బీఆర్ఎస్‌కు ప్రజలు ప్రధాన ప్రతిపక్ష బాధ్యత అప్పగించారు. అయినా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాకపోవడం దురదృష్టకరం. ఆయన అసెంబ్లీకి వచ్చి మా ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఫిబ్రవరి 9వ తేదీ మా ప్రభుత్వం రెండు నెలలు పూర్తి -మిగతా3లో



## దళితులను విస్మరించడం తగదు

- కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి: మాయావతి
- దళితుల ఆశాకిరణం కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఆమె డిమాండ్
- బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళిత నేతలను నిర్లక్ష్యం చేసింది

## పేటీఎంకు మరో షాక్..
### కీలక ప్రకటన చేసిన ఈపీఎఫ్‌వో

ఫిబ్రవరి 23 నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను బ్లాక్ చేయనున్నట్టు వెల్లడి

# ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామనడం అసత్యం



- పలు శాఖల్లో ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి
- ఇప్పటికీ కొన్ని శాఖల్లో జీతాలే పడలేదు
- కాంట్రాక్ట్ లెక్చరర్లకు రెండు నెలల జీతాలు రాలేదు
- ఐకేపీ, బీవోఏలకు జీతాలు పడలేదు
- విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్‌లో జీతాలు పడని పరిస్థితి.
- అగ్గిపెట్టె ముచ్చట.. రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం
- రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు.

హైదరాబాద్


రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం అసత్యం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పలు శాఖల్లో ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. ఇప్పటికీ కొన్ని శాఖల్లో జీతాలే పడలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా -మిగతా3లో

# ఆర్థిక సంస్కరణల సారథికి భారతరత్న



- దేశ ఆర్థికాభివృద్ధిలో పీవీది కీలకపాత్ర
- ఓ రాజనీతిజ్ఞుడిగా ఈ దేశానికి పీవీ నర్సింహారావు అందించిన సేవలు వెలకట్టలేనిది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా పీవీ అందించిన సేవలు చిరస్మరణీయం
- భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో పీవీ దూరదృష్టి గల నాయకత్వం కీలకపాత్ర పోషించింది
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

# భారతరత్న.. ఆ సంప్రదాయాన్ని తిరగరాసి మరీ..!



మునుపెన్నడూ లేని రీతిలో.. దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని ఈ ఏడాది ఏకంగా ఐదుగురికి ప్రకటించింది భారత ప్రభుత్వం. భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ.. మాజీ ప్రధానులైన పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు ప్రకటించారు. అంతకు ముందు మరో ఇద్దరి పేర్లను ప్రధాని మోదీ స్వయంగానే ప్రకటించిన సంగతీ తెలిసిందే.

సాధారణంగా భారతరత్న అవార్డులను ఒకరు, ఇద్దరు, గరిష్టంగా ముగ్గురికి ఇస్తూ వస్తోంది కేంద్రం. ఆ సంప్రదాయానికి 1999లో బ్రేక్ పడి.. ఏకంగా నలుగురికి ప్రకటించింది అప్పటి ప్రభుత్వం. ఆ తర్వాత మళ్లీ ఒకరు, ఇద్దరు, ముగ్గురికి ఇస్తూ వచ్చారు. అయితే ఈ ఏడాది మాత్రం ఏకంగా ఐదుగురికి ప్రకటించింది. ఈ ఏడాది.. బీజేపీ దిగ్గజం ఎల్‌కే అద్వానీకి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి థాకూర్‌కు భారతరత్నలకు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇవాళ మరో ముగ్గురికి ప్రకటించడంతో మొత్తం ఐదుగురికి ఇచ్చినట్లయ్యింది. ఐదుగురివి వేర్వేరు ప్రాంతాలు. ఇందులో స్వామినాథన్ మినహాయించి మిగిలిన నలుగురికి వేర్వేరు రాజకీయ నేపథ్యం ఉంది. దీంతో.. ఆయా ప్రాంతాల రాజకీయ నేతలు పార్టీలకతీతంగా తమ ప్రాంత దిగ్గజాలకు భారతరత్న దక్కడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పీపీ నరసింహారావు**

పాములపర్తి వెంకట నరసింహారావు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో జన్మించారు. 1991 జూన్ 21 నుంచి 1996 మే 16 దాకా భారత దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకు ముందు.. కేంద్రంలో మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రభుత్వాల్లో పనిచేశారు. దేశ హెూం, రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల బాధ్యతలు నిర్వర్తించారు.

స్వాతంత్రోద్యమం సమయంలో దేశం కోసం పోరాడిన పీవీ.. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1957-77 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన ఆయన పలు మంత్రిపదవులు చేపట్టారు. 1971 నుంచి 1973 వరకు ఏపీ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

**చరణ్ సింగ్..**

ఉత్తర ప్రదేశ్ మీరట్‌లో పుట్టిన పెరిగిన చరణ్ సింగ్.. 1979 జులై 28వ తేదీ నుంచి 1980 జనవరి 14వ తేదీ దాకా దేశానికి ప్రధానిగా పని చేశారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగానూ ఆయన రెండుసార్లు పని చేశారు. యూపీలో చెప్పుకోదగ్గ స్థాయిలో బలం,బలగం ఉన్న రాష్ట్రీయ లోక్‌దళ్(ఆర్‌ఎల్‌డీ.. చరణ్ సింగ్ వారసులు స్థాపించిన పార్టీ), విపక్ష శిబిరానికి షాక్ ఇచ్చి ఎన్డీయేలో చేరుతుందన్న ప్రచారం ఉన్న సమయంలోనే.. చరణ్ సింగ్‌కు అవార్డు ప్రకటించడం గమనార్హం.

**ఎం.ఎస్ స్వామినాథ్..**

భారత దేశ హరితవిప్లవ పితామహుడిగా మాన్‌కోంబు సాంబశివన్ స్వామినాథ్ 1925 ఆగస్టు 7న తమిళనాడు రాష్ట్రంలో కావేరి డెల్టా ప్రాంతంలోని కుంభకోణం పట్టణంలో జన్మించారు. కొంతకాలం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో పనిచేసిన స్వామినాథన్ 1954లో మళ్లీ భారత్‌లో అడుగు పెట్టారు. ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శాస్త్రవేత్తగా పరిశోధనలపై దృష్టి పెట్టారు. 1972-79లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరించారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఆయనను వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. 2007 నుంచి 2013 దాకా రాజ్యసభలో నామినేట్ ఎంపీగా సేవలను అందించారు. స్వామినాథన్ దేశ విదేశాల్లో ఎన్నో ప్రఖ్యాత సంస్థలకు నాయకత్వం వహించారు. కిందటి ఏడాది సెప్టెంబర్ 28వ తేదీన ఆయన కన్నుమూశారు.

**కర్పూరి ఠాకూర్**


బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరి ఠాకూర్ ఆయన శతజయంతి వేళ కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న తో గౌరవించింది. బిహార్‌కు రెండు పర్యాయాలు (డిసెంబరు 1970 నుంచి జూన్ 1971 వరకు, డిసెంబరు 1977 నుంచి ఏప్రిల్ 1979 వరకు) సీఎంగా సేవలందించి.. తన పాలనా దక్షతతో జన నాయక్‌గా చెరగని ముద్ర వేసుకున్నారు.

1924 జనవరి 24న బిహార్‌లోని సమస్తీపూర్ జిల్లాలో జన్మించిన కర్పూరి ఠాకూర్.. అనునిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం, సామాజిక మార్పు కోసం పనిచేశారు.జనం కోసం నిబద్ధతతో పనిచేసిన ఆయన్ను 'జననాయక్ కర్పూరి ఠాకూర్' అని అక్కడి ప్రజలు పిలుస్తారు. లాలూ ప్రసాద్ యాదవ్, నీతీశ్ కుమార్, రాం విలాస్ పాశవాన్ వంటి నేతలకు ఠాకూర్ రాజకీయ గురువు. తాను విశ్వసించిన సిద్ధాంతాలకు కట్టుబడి సుదీర్ఘకాలం పాటు బిహార్, దేశ రాజకీయాలను ప్రభావితం చేయడం ద్వారా గొప్ప రాజనీతిజ్ఞుడిగా గుర్తింపుపొందిన ఆయన 1988 ఫిబ్రవరి 17న తుదిశ్వాస విడిచారు.

**ఎల్‌కే అద్వానీ**

రాజకీయ కురువృద్ధుడు, బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీకి భారతరత్న గౌరవం దక్కింది. సంఘ్ భావజాలాన్ని అణువణువునా పుణికిపుచ్చుకుని.. అంచెలంచెలుగా రాజకీయ దిగ్గజంగా ఎదిగిన మేధావి. అద్వానీ.. 1927 నవంబరు 8న భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో జన్మించారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు.దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడ్డ అద్వాణీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1970లో ఢిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు.1980లో అద్వాణీ సహా కొంతమంది జన సంఘ్ నేతలు జనతా పార్టీని వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్(ఎన్డీయే)కు రూపకల్పన చేసిన రాజనీతిజ్ఞుడు. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వానీ గెలిచారు.లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. ఉప ప్రధాని పదవిని సైతం ఆయన చేపట్టారు. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు ఆయన దూరంగా ఉంటూ వస్తున్నారు. దేశానికి చేసిన సేవలకుగాను ఆయన్ను అత్యున్నత పౌరపురస్కారం వరించింది.

# ఆర్థిక సంస్కరణల సారథికి భారతరత్న





కేంద్ర ప్రభుత్వం మరోసారి భారతరత్న పురస్కారాలను ప్రకటించింది. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ 'ఎక్స్' వేదికగా తెలియజేశారు.

భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి కుంటుపడుతున్న ఎకానమీని తిరిగి పట్టాలెక్కించిన సంస్కరణ శీలి, బహుముఖ ప్రజ్ఞావంతుడు పీవీ నరసింహారావు. ఆయన హయాంలో ఆర్థిక వృద్ధి, ఎగుమతులు, అంతర్జాతీయ సంక్షోభాలకు ఎదురొడ్డి నిలవడం విదేశీ మారక ద్రవ్య నిల్వలు, సమాచార సాంకేతిక పురోగతి, స్టాక్ మార్కెట్లు, టెలీకమ్యూనికేషన్లు వంటి పలు రంగాల్లో ఆకాశమే హద్దుగా భారత్ చెలరేగింది. గతంలో ఆహారపదార్థాలు దిగుమతిలో అట్టడుగున ఉన్న భారత్ ఇవాళ అంతర్జాతీయ సమాజానికి పెద్ద ఎత్తున ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసే దేశంగా ఆవిర్భవించిందంటే పీవీ సంస్కరణలే కారణమని నిపుణులు చెబుతున్నారు.

**టన్నుల కొద్ది బంగారం తాకట్టు**

పీవీ నరసింహారావు 1991 జూన్ నెలలో ప్రధానమంత్రి పీఠాన్ని అధిరోహించినప్పటికి భారత దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉండేవికావు. హరిత విప్లవం కారణంగా కొద్దిపాటి ఆహార స్వావలంబన సాధ్య పడినా, ఇతర రంగాలన్నీ దీనస్థితిలో ఉండటంతో దేశ స్థూల జాతీయోత్పత్తి మూడు శాతంగా కొనసాగుతుండేది. మరోవైపు ఇంటిని చక్కదిద్దుకునే దారి తెలియక 20 కోట్ల డాలర్ల రుణం కోసం 20 టన్నుల బంగారాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌కు తాకట్టు పెట్టిన పరిస్థితి నెలకొంది.

**అప్పటికే పెరిగిన సంక్షోభం**

ఇందిరా గాంధీ 1966లోనే సంస్కరణల కోసం విఫల ప్రయత్నం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్లు, కలర్ టీవీలను తీసుకువచ్చారు. కానీ అప్పటి పరిస్థితులు దృష్ట్యా ఆర్థిక సంస్కరణలపై ఎక్కువ దృష్టిసారించలేకపోయారు. ఇంతలో దేశ ఆర్థిక సమస్యలు పెరిగాయి. 1980ల్లో ఈ సమస్యలు మరింత రెట్టింపయ్యాయి. 1990 ఇవి తీవ్రరూపం దాల్చాయి. 1991 నాటికి భారతదేశం క్లోజ్డ్ ఎకానమీగా ఉండేది. అంటే ప్రతి నిర్ణయం ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. ఎంత ఉత్పత్తి చేయాలి, ఎంత ఖర్చు చేయాలి, ఎంతమంది వినియోగించాలి అనే అంశాలన్నీ ప్రభుత్వమే చూసుకుంటుంది. ఈ వ్యవస్థనే పర్మిట్ రాజ్ లేదంటే లైసెన్స్ రాజ్ అంటారు. ఇందుకు భిన్నంగా ఓపెన్ ఎకానమీలో ప్రభుత్వ పెట్టుబడులను తగ్గించి, ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించారు. ఈ ఆర్థిక సంస్కరణలను ప్రకటిస్తూ అప్పటి ఆర్థికమంత్రి మన్మోహన్ సింగ్ జులై 24, 1991న బడ్జెట్ ప్రవేశపెట్టారు.

**ఆనాటి బడ్జెట్ ముఖ్యాంశాలు**

దేశీయ మార్కెట్లో కంపెనీల మధ్య పోటీ పెంచుతామన్నారు. లైసెన్సింగ్ రాజ్ ముగిసింది. కంపెనీలకు నిబంధనలతో కూడిన పర్మిట్లు ఉండవని చెప్పారు. ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతి లైసెన్సింగ్‌లో సడలింపులే లక్ష్యంగా బడ్జెట్‌లో పలు మార్పులు ప్రకటించారు. ఎగుమతులను ప్రోత్సహించడానికి 'దిగుమతి-ఎగుమతి విధానం'లో విదేశీ పెట్టుబడులను స్వాగతించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉద్యోగాలు సృష్టిస్తాయని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఎగుమతి కోసం ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 హెచ్‌హెచ్‌సి కింద పన్ను మినహాయింపు ఇచ్చారు. ఈ బడ్జెట్‌ను ఆధునిక భారతదేశ చరిత్రలో అతి పెద్ద నిర్ణయాల్లో ఒకటిగా పరిగణిస్తారు. విద్యాశాఖను మానవవనరుల అభివృద్ధి శాఖగా మార్చడం, జైళ్ల శాఖలో సంస్కరణలు తేవడం, నవోదయ పాఠశాలల ఏర్పాటు, గురుకుల విద్యకు నాంది వంటి పలు సంస్కరణలను ఆయన తీసుకువచ్చారు. అయితే ఆర్థిక సంస్కరణలపైన పేదరికం, నిరుద్యోగం, అసమానతల నిర్మూలనలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో పీవీది కీలకపాత్ర : ప్రధాని మోదీ

తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కింది. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. పీవీకి భారతరత్న వరించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశానికి పీవీ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఓ రాజీతిజ్ఞుడిగా ఈ దేశానికి పీవీ నర్సింహారావు అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా పీవీ అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు.

'ఓ రాజనీతిజ్ఞుడిగా ఈ దేశానికి పీవీ నర్సింహారావు వివిధ హెూదాల్లో విస్తృతమైన సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధాన మంత్రిగా, అనేక సంవత్సరాల పాటు పార్లమెంటు, శాసనసభ సభ్యునిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో పీవీ దూరదృష్టి గల నాయకత్వం కీలకపాత్ర పోషించింది. ఈ దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేసింది' అని అన్నారు.

భారతదేశం ప్రపంచ మార్కెట్ దృష్టిలో పడింది పీవీ హయాంలోనే అని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. దేశం ఆర్థికాభివృద్ధి దిశగా కొత్త అడుగులు వేసింది కూడా ఆయన పాలనలోనే అని వివరించారు. విదేశాంగ నిపుణుడిగా, విద్యా రంగ కోవిదుడిగా పీవీ అందించిన సహకారం భారతదేశాన్ని సాంస్కృతికంగా, మేథో పరంగా సుసంపన్నం చేసిందని కీర్తించారు.

## ఎంపీలతో పీఎం లంచ్.. స్వయంగా బిల్లు చెల్లింపు



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌లో శుక్రవారం అరుదైన దృశ్యం కనిపించింది. పార్టీలకతీతంగా కొంతమంది ఎంపీలతో కలిసి ప్రధాని మోదీ పార్లమెంట్ క్యాంటీన్‌లో లంచ్ చేసి అందరినీ ఆశ్చర్యపర్చారు. ఇంతే కాకుడా వారి బిల్లు కూడా ప్రధానే స్వయంగా చెల్లించినట్లు తెలిసింది. బీజేపీతో సహా పలు పార్టీలకు చెందిన ఎనిమిది మంది ఎంపీలను ప్రధాని లంచ్‌కు ఆహ్వానించారు.లంచ్ విషయమై మధ్యాహ్నం సమయంలో ఎంపీలకు ప్రధాని నుంచి ఫోన్ వచ్చింది. అనంతరం ఎంపీలతో కలిసి ప్రధాని పార్లమెంట్ క్యాంటీన్‌కు వెళ్లి వారితో కలిసి భోజనం చేశారు. అరగంటకుపైగా సాగిన ఈ లంచ్‌లో ప్రధాని తన విదేశీ పర్యటనలు, వ్యక్తిగత విషయాలను ఎంపీలతో పంచుకున్నారు. లంచ్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## దళితులను విస్మరించడం తగదు..



లక్నో: కేంద్ర ప్రభుత్వం దళిత నేతలను విస్మరించడం తగదని ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, బీఎస్పీ అధినేత్రి మాయావతి అన్నారు. దళితుల ఆశాకిరణం కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడాన్ని మాయావతి స్వాగతించారు. అదే సమయంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళిత నేతలను నిర్లక్ష్యం చేసిందని ఆమె ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టిసారించాలని అన్నారు. కాగా, సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 'బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్‌ను వీపీ సింగ్ ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించిందని మాయావతి గుర్తు చేశారు. ఆయన తర్వాత దళిత దూతలు నిర్లక్ష్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవనీయులైన కాన్షీరామ్ చేసిన పోరాటం, దళితుల ప్రయోజనాల దృష్ట్యా ఆయనను కూడా భారతరత్నతో సత్కరించాలని మాయావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్, బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీకి కేంద్రం భారతరత్న ప్రకటించినప్పుడు కూడా కాన్షీరామ్‌కు భారతరత్న డిమాండ్‌ను మాయావతి ప్రస్తావించారు.

## పేటీఎంకు మరో షాక్.. కీలక ప్రకటన చేసిన ఈపీఎఫ్‌వో

**ఫిబ్రవరి 23 నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను బ్లాక్ చేయనున్నట్టు వెల్లడి**

**క్లెయిమ్‌లను పరిష్కరించవద్దంటూ ఫీల్డ్‌ఆఫీసర్లకు ఆదేశాలు జారీ**

**ఆర్బీఐ కఠిన ఆంక్షలు విధించిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు మరో ఎదురుదెబ్బ**




ఫైనాన్సియల్ టెక్నాలజీ కంపెనీ పేటీఎంకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పేటీఎం, దాని అనుబంధ సంస్థలతో ముడిపడిన క్లెయిమ్‌లను పరిష్కరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సంబంధిత అధికారులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) కీలక ఆదేశాలు జారీ చేసింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్, దాని అనుబంధ విభాగాలతో అనుసంధానించిన ఖాతాలకు సంబంధించిన క్లెయిమ్‌లను పరిష్కరించవద్దని ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించింది. ఇందుకు సంబంధించిన క్లెయిమ్‌లను ఫిబ్రవరి 23 నుంచి నిలిపివేయాలని స్పష్టం చేసింది. దీనిపై అవగాహన పెంచేందుకు వీడియోను రూపొందించి ప్రచారం చేయాలని సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఈ పరిణామంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై విశ్వాసం మరింత సన్నగిల్లనుంది. ఈపీఎఫ్‌వో చర్యతో బ్యాంకు విశ్వసనీయత, ప్రమాణాలపై ఆందోళనలను స్పష్టం చేస్తోంది. కాగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై జనవరి 31న ఆర్బీఐ కఠిన ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. కొత్తగా డిపాజిట్లు చేయడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ స్వతంత్ర డైరెక్టర్ మంజు అగర్వాల్ బ్యాంక్ కంపెనీ బోర్డుకు రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వచ్చేలా ఆయన రాజీనామా చేసినట్టు రిపోర్టులు పేర్కొంటున్నాయి. కఠిన ఆంక్షలు విధిస్తూ ఆర్బీఐ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో కంపెనీ బోర్డు నుంచి వైదొలగినట్టు జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి.

## ప్రపంచంలో అత్యధిక 'ఓటర్లు' మనకే!.. వివరాలు వెల్లడించిన ఈసీ




ఢిల్లీ : అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో.. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల కోసం దాదాపుగా 97 కోట్ల మంది ఓటు నమోదు చేయించుకున్నారని తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలు విడుదల చేసింది. తద్వారా గత లోక్‌సభ ఎన్నికల ఓటర్ల కంటే.. ఆరుశాతం ఎక్కువ ఓటు రిజిస్ట్రేషన్ నమోదైందని ఈసీ స్పష్టం చేసింది. పుణేలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజీవ్ కుమార్ మీడియా సమావేశంలో ఈ వివరాల్ని వెల్లడించారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఓటర్లు 96.88 కోట్ల మంది .. భారతదేశంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ఓటు వేయడానికి నమోదు చేసుకున్నారు అని సీఈసీ తెలిపారు. ఇక.. ఇందులో గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి.. పురుషుల కంటే మహిళలు అత్యధికంగా ఓటు రిజిస్ట్రేషన్ చేసుకోవడాన్ని ఈసీ ప్రముఖంగా పేర్కొంది. మహిళలతో పాటు ఈసారి యువత సైతం ఓటు కోసం నమోదు భారీ సంఖ్యలోనే చేసుకుంది. ఇక లింగ నిష్పత్తి చూస్తే(1000:..) 2023లో 928 ఉండగా.. 2024 నాటికి(డ్రాఫ్ట్ కంటే అధికంగా నమోదు) అది 948కి చేరింది. ఇక.. ఈసారి దేశ యువతలో(18-29 మధ్య వయసువాళ్లు) రెండు కోట్ల మంది ఓటర్ల జాబితాలో చేరారు. మొత్తం 2.63 కోట్ల కొత్త ఓటర్లలో .. 1.41 కోట్లు మహిళలు కావడం గమనార్హం. అంటే.. మిగిలిన 1.22 కోట్ల పురుష ఓటర్ల కంటే అధికమన్నమాట.

# నేడే బడ్జెట్



**హైదరాబాద్ :** ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమవుతుందని తెలిపారు. రేపు సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. రేపు ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది.

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో.. ఎలాంటి ప్రతిపాదనలు ఉండవు. కేవలం ఖర్చులు మాత్రమే ఉంటాయి. అందుకే ఇందులో కొత్త ప్రాజెక్టులు, భారీ కేటాయింపులు ఉండవు. ప్రభుత్వ కార్యకలాపాలు, శాఖల నిర్వహణ, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ పంపిణీ సాఫీగా సాగేందుకు ఓటాన్ అకౌంట్ ప్రవేశపెడతారు. రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు ఖర్చుల కోసం తీసుకునే మొత్తం ఇది.

### బీఏసీలలో ఎవరెవరు?

శాసన మండలి, శాసనసభల నిర్వహణ షెడ్యూల్, చర్చించాల్సిన అంశాలను ఖరారు చేయడానికి.. అధికార, ప్రతిపక్షాల సభ్యులతో 'బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)'లను ఏర్పాటు చేస్తారు. సమావేశాల ప్రారంభం రోజున ఈ బీఏసీలు స్పీకర్/చైర్మన్ అధ్యక్షతన సమావేశమై.. అసెంబ్లీ, మండలి సమావేశాలు కొనసాగే తేదీలు, చర్చించే అంశాలను నిర్ణయిస్తాయి. రాష్ట్ర కొత్త శాసనసభ ఏర్పాటైన నేపథ్యంలో 'బీఏసీ'ని ఏర్పాటు చేశారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన అసెంబ్లీ బీఏసీ భేటీలో అధికార పక్షం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, విప్ బీర్ల అయిలయ్యకు చోటు కల్పించారు.

ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి కె.చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి కడియం శ్రీహరికి చోటు దక్కింది. ఏలేటి మహేశ్వర్‌రెడ్డి (బీజేపీ), అక్బరుద్దీన్ ఒవైసీ (ఎంఐఎం), కూనంనేని సాంబశివరావు (సీపీఐ)లకూ అవకాశం కల్పించారు. బీజేపీ శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనందున ఆ పార్టీ విజ్ఞప్తి మేరకు మహేశ్వర్‌రెడ్డికి చోటు దక్కింది. మరోవైపు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో.. డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి (కాంగ్రెస్), మహమూద్ అలీ (బీఆర్ఎస్), ఏవీఎన్ రెడ్డి (బీజేపీ), ఎఫెండీ (ఎంఐఎం), అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# కలెక్షన్లు, సెలక్షన్లు, ఎలక్షన్లు బీఆర్ఎస్ తీరు

-మొదటి పేజీ తరువాయి

చేసుకుంది. ఈ రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షలకు పెంపు హామీలు అమలు చేశాం. ప్రతిపక్షం సహకరించకపోయినా ప్రజాపాలన అందిస్తూ ముందుకెళ్తాం.

గవర్నర్ ప్రసంగంలో ముఖ్యమైన విషయాలను పొందుపరిచాం. అయినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మమ్మల్ని విమర్శిస్తూనే ఉన్నారు. వాళ్ల నాయకున్ని మెప్పించడానికి మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రజలు తెలంగాణ ఉద్యమ కాలంలో టీజీ అని బండ్ల మీద రాసుకోవడంతో పాటు గుండెల మీద పచ్చబొట్లు పొడిపించుకున్నారు. కానీ అప్పటి పాలకులు టీజీకి బదులు టీఆర్ఎస్ వచ్చేలా టీఎస్ అని పెట్టుకున్నారు. దానిని మార్చాం. రాజరిక పోకడలున్న అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయించాం' అని రేవంత్ తెలిపారు.

### రాచరికపు ఆనవాళ్లు ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ విధానమన్న రేవంత్ రెడ్డి

తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. రాష్ట్ర గీతంగా 'జయజయహే తెలంగాణ'ను మార్చుతామని వెల్లడించారు. ఈ గేయాన్ని తెలంగాణ కవి అందెశ్రీ ప్రజలకు అందించారని, ఈ పాట ద్వారా ఊపిరి పీల్చుకొని లక్షలాది మంది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లు, నగరాలు, పట్టణాలు, పల్లెలు, గ్రామాలు, అన్ని వీధుల్లోనూ ఇదే గేయం మోర్మోగిందని సీఎం ప్రస్తావించారు. 'జయజయహే తెలంగాణ' నినాదంతో రాష్ట్రాన్ని సాధించారని, రాష్ట్రాన్ని సాధించిన ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా మార్చుతామని స్పష్టం చేశారు. ఆ నాడు తెలంగాణ సాధన ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు నడిపించిన గొప్పదనాన్ని ఒక దళిత బిడ్డకు ఇవ్వకూడదన్న ఆలోచనతో, కుట్రతో నాటి పాలకులు జయజయహే తెలంగాణ గానాన్ని తెలంగాణలో వినిపించకుండా చేశారని, దాదాపు నిషేధించినంత పనిచేశారని ఆరోపించారు. అందుకే ఉద్యమస్ఫూర్తితో, ఉద్యమాలను గౌరవించే పార్టీగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహం సగటు తెలంగాణ బిడ్డలా లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే విగ్రహం ఓ తల్లిలా ఉంటుందని సీఎం రేవంత్ ప్రకటించారు. రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని కూడా మార్చుతామని వెల్లడించారు. రాచరికపు ఆనవాళ్లు ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ విధానమని ఆయన పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు నచ్చడంలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర గేయం, చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పు విషయంలో తమకు ఎలాంటి ఆశలు, ఆశయాలు లేవన్నారు. ఈ విషయంలో ఏవైనా సూచనలు, సలహాలు ఉంటే చెప్పాలని స్పీకర్‌కి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సొంత పార్టీ ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ నమ్మరా? మీ పార్టీ ఎమ్మెల్యేలను ఎందుకు నమ్మడం లేదు... మీ ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో పనుల కోసం నన్ను కలిస్తే ఎందుకు



కంగారుపడుతున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాల సమస్యలను తన దృష్టికి తీసుకు రావడానికి కలుస్తున్నారని... కానీ వారిని బీఆర్ఎస్ అగ్రనాయకులు అనుమానిస్తున్నారని... అవమానిస్తున్నారని మండిపడ్డారు. వారి వారి నియోజకవర్గాల కోసం ఎవరికి ఎలాంటి అవసరం వచ్చినా ఎమ్మెల్యేలు తనను కలవవచ్చునని చెప్పారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను కూడా అవమానించడం సరికాదన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి ఎవరు వచ్చినా తాను కలుస్తానన్నారు.

త్వరలో గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని ఆరోపించారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తామన్నారు. మైనార్టీల హక్కులను తమ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. ప్రజావాణి కార్యక్రమం గురించి బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారని... కానీ ఆ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ప్రజావాణి కోసం ఓ ఐఏఎస్ అధికారిని నియమించినట్లు చెప్పారు. ధరణి, హౌసింగ్ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ పాపం ఎవరిది? అని ప్రశ్నించారు.

ప్రజాభవన్‌కు పూలే పేరు పెట్టామని... దానిని ప్రతిపక్షం అభినందిస్తుందనుకుంటే అలా చేయలేదన్నారు. ప్రగతి భవన్‌ను ఆగమేఘాల మీదపూర్తి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాళోజీ క్షేత్రాన్ని ఎందుకు పూర్తి చేయలేదు? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జయశంకర్ గారి ఊరును రెవెన్యూ డివిజన్‌గా మార్చామన్నారు. 97వేల కోట్ల ఖర్చుతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో కనీసం 90వేల ఎకరాలకు నీరు ఇచ్చారా? అని ప్రశ్నించారు.

### కలెక్షన్లు, సెలక్షన్లు, ఎలక్షన్లు బీఆర్ఎస్ తీరు అని విమర్శ

కాంగ్రెస్ పార్టీని పదేపదే వారసత్వ పార్టీ అని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని... కానీ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిందన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ కోసం చేసిన త్యాగం ఏమిటో చెప్పాలన్నారు. సోనియా గాంధీ ప్రధాని పదవిని వదులుకున్నారన్నారు. ఉద్యమం సమయంలో రాజీనామా చేసి మళ్లీ మూడు నెలలకు పదవులు స్వీకరించడమే వారు చేసిన పని అన్నారు. వీటిని త్యాగాలుగా చెప్పుకోవద్దని హితవు పలికారు. కలెక్షన్లు, ఎలక్షన్లు, సెలక్షన్లు బీఆర్ఎస్ తీరు అని ఆరోపించారు.

### అమరులవడమో... హక్కులు సాధించడమో.. ఢిల్లీలో ధర్నా చేయాలి

కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై రేవంత్ రెడ్డి స్పందించారు. కేఆర్ఎంబీకి అప్పగించడంపై పోరాడాలంటే ప్రధాని మోదీతో కొట్లాడాలన్నారు. మరి మోదీ నల్గొండలో ఉంటారా? అక్కడ బీఆర్ఎస్ సభ ఎందుకు? అని ప్రశ్నించారు. కృష్ణా జలాలపై పోరాడాలంటే అమరులవడమో... హక్కులు సాధించడమో బీఆర్ఎస్ నేతలు చేయాలని... అందుకు ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. కేంద్రం ప్రాజెక్టులు తీసుకుంటే ధర్నా చేయాల్సింది ఢిల్లీలోనా? నల్గొండలోనా? అని నిలదీశారు. దమ్ముంటే ప్రాజెక్టుల కోసం నల్గొండలో కాకుండా ఢిల్లీలో దీక్ష చేయాలన్నారు.

ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు ముందు పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ఏకే 47తో పోలీసులను నాగార్జున సాగర్ వద్దకు పంపించారని... అది మన భూభాగమని... కేసీఆర్ అనుమతి లేకుండా జగన్ అక్కడకు పోలీసులను ఎలా పంపిస్తారని నిలదీశారు. మన ప్రాంతంలోకి వచ్చి తుపాకులు పెట్టి ఆక్రమించుకుంటుంటే ఇంటి దొంగలు లేకుండా నాగార్జున సాగర్ మీద ఏపీ పోలీసులు పహారా కాసే అవకాశం ఉంటుందా? అని ప్రశ్నించారు.

### గ్రూప్-1పై అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక ప్రకటన
### త్వరలోనే గ్రూప్ 1.. వయోపరిమితి 46 ఏళ్లు

'ఉద్యోగాల కల్పనపై ప్రతిపక్షాలకు ఆందోళన అవసరం లేదు. మేము ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాల కల్పన ఉంటుంది. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే గ్రూప్-1 నిర్వహిస్తాం. కొన్ని నిబంధనల వల్ల టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఆలస్యమైంది. తొందరలోనే పోలీస్ శాఖలో 15వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. యూనివర్సిటీల వీసీల నియామకం కోసం సెర్చ్ కమిటీ ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నన్ను కలిస్తే సొంత మనుషులనే వాళ్లు అనుమానిస్తున్నారు. సీఎంగా అందరినీ కలవడం వాళ్ల సమస్యలను పరిష్కరించడం నా భాధ్యత. బీఆర్ఎస్ అవలంబించిన పద్ధతిలో నేను చెయ్యను. గతపు ఆనవాళ్లు సమూలంగా ప్రక్షాళన చేసే భాధ్యత నాది. కాళోజీ కళాక్షేత్రం తొమ్మిదేళ్లుగా పూర్తి చెయ్యలేదు గత ప్రభుత్వం' అని రేవంత్ విమర్శించారు.

### గతంలో ఒకరిది అగ్గిపెట్టె డ్రామా.. ఇప్పుడొకరిది ఆటో ? డ్రామా

'తెలంగాణ గీతాన్ని కేబినెట్ ఆమోదం తెలిపితే మెచ్చుకోకపోగా విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో రైతు బంధు పైసలు 9 నెలల పాటు పడ్డాయి. ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు వేశాం. ఆటో కార్మికుల పక్షాన ఒకరు ఆటోలో డ్రామాలు వేశారు. గతంలో ఒకరు అగ్గిపెట్టె డ్రామాలు ఆడితే...మొన్న ఆటో డ్రామా మరొకరు వేశారు. వాళ్ళ ఇండ్లలో నాలుగైదు ఉద్యోగాలు ఉన్నాయి...కారుణ్య నియామకాలు మాత్రం చేపట్టలేదు' అని రేవంత్ బీఆర్ఎస్‌కు చురకలంటించారు.

## టీఎస్ కాదు..టీజీ
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ

హైదరాబాద్


తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం మారుస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని.. అధికారిక చిహ్నంలో రాచరిక ఆనవాళ్లు ఉన్నాయని అందుకే చిహ్నం మార్చాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 'తెలంగాణ ఉద్యమ సమయంలో అందరం టీడీ అని రాసుకునేవాళ్లం. వాహనాలు, బోర్డులపై అంతా టీజీ అని రాసుకున్నారు. కొందరు యువకులు తమ గుండెలపై పచ్చబొట్టు కూడా వేసుకున్నారు. కేంద్రం సైతం తమ నోటిఫికేషన్ లో టీజీ అనే పేర్కొంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేము రాష్ట్ర అక్షరాలను టీజీగా మార్చాలని నిర్ణయించాం. జయజయహే గీతం తెలంగాణ ఉద్యమ సమయంలో అందరికీ స్ఫూర్తి ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక ఆ పాట రాష్ట్ర గీతం అవుతుందని అంతా భావించినా.. ఆ పాటను నిషేధించినంత పని చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించాం. తెలంగాణ తల్లి అంటే మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. తెలంగాణ ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి.' అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.తెలంగాణలో గ్రూప్ 1 అభ్యర్థులకు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ గుడ్ న్యూస్ చెప్పారు. వయో పరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. కొన్ని నిబంధనల వల్ల ఖాళీల ప్రక్షాళన ఆలస్యమైందని.. నలుగురి ఉద్యోగాలు పోయిన దుఃఖంలో విపక్ష నేతలు 2 లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నపత్రాలు విక్రయించి ఉద్యోగాలు భర్తీ చేసే వాళ్లం కాదని, ప్రభుత్వ శాఖల్లో బంధువులను పెట్టుకుని ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లం కాదని అన్నారు.తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ కు ప్రధాన ప్రతిపక్ష బాధ్యత అప్పగించారని.. అయినా ఆ పార్టీ అధినేత అసెంబ్లీకి రాకపోవడం దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన శాసనసభకు వచ్చి తమ ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 9 నాటికి తమ ప్రభుత్వం 2 నెలలు పూర్తి చేసుకుందని.. ఈ కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి గ్యారెంటీలు అమలు చేశామని చెప్పారు. త్వరలోనే మరో 2 గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు. ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు వేశామని.. ప్రతిపక్షం సహకరించకున్నా ప్రజా పాలన అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.ఉద్యోగాల కల్పనపై ప్రతిపక్షాలకు ఆందోళన అవసరం లేదని.. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల కల్పన ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'త్వరలోనే పోలీస్ శాఖలో 15 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. యూనివర్శిటీల వీసీల నియామకం కోసం సెర్చ్ కమిటీ ఏర్పాటు చేశాం. వర్శిటీల్లో ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తాం. ఇప్పటికే 80 శాతం పెన్షన్లు అందించాం. మిగతా 20 శాతం కూడా 15 రోజుల్లో ఇచ్చి పెన్షనర్లను ఆదుకుంటాం. నియోజకవర్గ సమస్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నన్ను కలిస్తే వారిని అనుమానిస్తున్నారు.

## కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్లు మా కుటుంబం నుంచీ ఉండాలనుకున్నాం: మాజీ మంత్రి మల్లారెడ్డి

**లోక్ సభ ఎన్నికల్లో తన కొడుకు భద్రారెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడన్న మల్లారెడ్డి**

**ఎంపీ టిక్కెట్ కోసమే జగ్గారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని పొగుడుతున్నారన్న మల్లారెడ్డి**

**తెలంగాణవ్యాప్తంగా ఫోకస్ కావడానికే జగ్గారెడ్డి తన పేరును లేవనెత్తుతున్నాడని విమర్శ**



కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్లుగానే తమ కుటుంబం నుంచీ మూడు పదవులు ఉండాలని భావించామని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో తన కొడుకు భద్రారెడ్డి మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశిస్తే పోటీ చేయడానికి తన తనయుడు సిద్ధమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ టిక్కెట్ కోసం జగ్గారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పొగుడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫోకస్ కావడం కోసమే జగ్గారెడ్డి తన పేరును ఎత్తుకుంటున్నారని విమర్శించారు. తన పేరును తీయకుంటే జగ్గారెడ్డిని తెలంగాణలో ఎవరూ పట్టించుకోరన్నారు.

## ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం





-మొదటి పేజీ తరువాయి

ఓటుకు కోట్లు కేసును తెలంగాణ ఏసీబీ కోర్టు నుంచి పొరుగు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ లేదంటే ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ చేయాలంటూ పిటిషన్ దాఖలైంది. బీఆర్ఎస్ నేతలైన గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోఢ్, మహమ్మద్ అలీలు ఈ పిటిషన్ వేశారు. రేవంత్‌రెడ్డి ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నందున.. దర్యాప్తు పారదర్శకంగా జరగదనే అనుమానాల్ని పిటిషన్‌లో వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం.. తెలంగాణ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నేటి తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి.. 2015లో టీడీపీలో ఉండగా ఈ కేసు నమోదు అయ్యింది. చంద్రబాబు ఆదేశాల మేరకు ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50లక్షల లంచం ఇస్తుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. ఇదిలా ఉంటే.. తన 'మాజీ బాస్', మాజీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే ఈ తతంగం నడిచిందంటూ బీఆర్ఎస్ నేతలు సైతం పిటిషన్‌లో ప్రస్తావించడం గమనార్హం.

## బదిలీల విషయంలో పారదర్శకత పాటిస్తాం



**హైదరాబాద్ :** మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల బదిలీల విషయంలో పారదర్శకత పాటిస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. లాంగ్ స్టాండింగ్‌లో ఉన్నవారికి స్థాన చలనం తప్పదన్నారు. కొందరు ఉన్నతాధికారుల అండతో కొంతమంది అధికారులు ఒకేచోట పాతుకుపోయారు. అలాంటి అధికారులు లూప్‌లైన్‌లోకి వెళ్లక తప్పదన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత తీసుకొస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పారు.

## ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామనడం అసత్యం

-మొదటి పేజీ తరువాయి

హరీశ్‌రావు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతభత్యాలు ఇచ్చామని సీఎం చెప్పారు. అది సత్య దూరం. ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. కాంట్రాక్ట్ లెక్చరర్లకు రెండు నెలల జీతాలు రాలేదు. ఐకేపీ, బీవోఏలకు జీతాలు పడలేదు. విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్‌లో జీతాలు పడని పరిస్థితి. వీటిని సీఎం కరెక్షన్ చేసుకోవాలి.. ఒకటో తారీఖున కాదు.. ఆరేడు తారీఖు వరకు జీతాలు ఇచ్చారని హరీశ్‌రావు తెలిపారు. ఈ రాష్ట్రంలో జనవరి నెలలో ఆసరా పెన్షన్లు ఇవ్వలేదు. ఫిబ్రవరి ఒకటి, రెండో తారీఖు నుంచి పెన్షన్లు ఇవ్వడం స్టార్ట్ చేశారు. అది జనవరి నెలదా..? ఫిబ్రవరి నెలదా..? స్పష్టత ఇవ్వాలి. ఒకటో తారీఖు రోజునే పెన్షన్లు ఇచ్చామని గొప్పలు చెప్పి పప్పులో కాలేశారు. ఇది కరెక్షన్ చేసుకోవాలి అని హరీశ్‌రావు సూచించారు. రైతుబంధు విషయంలో అసత్యాలు మాట్లాడారు. తాము రూ. 7500 కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే.. దాదాపు రూ. 6 వేల కోట్లు మొదటి నెల రోజుల్లోనే ఇచ్చాం. మిగిలి దాని విషయంలో ఆలస్యం జరిగి ఉండొచ్చు. మీ హయాంలో ఇవ్వాల్సింది ఇంకా చాలా ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### అగ్గిపెట్టె ముచ్చట.. రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం

శాసనసభలో పదేపదే బీఆర్ఎస్ నాయకత్వాన్ని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఏదన్నా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు సీఎం. నాడు అమరవీరులకు కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించలేదు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించలేదు. కాంగ్రెసోళ్లు అమరవీరుల పాడే మోసినోళ్లు కాదు. తుపాకులతో ఉద్యమకారులను బెదిరించిన మీకు తెలంగాణ పోరాటం, అమరవీరులకు గురించి తెలుస్తదని అనుకోను. ఇక అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాగా ఈ అగ్గిపెట్టె ముచ్చట మాట్లాడటం బంద్ చేయండి. తమను కించపరిచి, రాజకీయంగా విమర్శిస్తాం అనుకుంటే.. అది మీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని హరీశ్‌రావు అన్నారు.

ఎస్ఎల్‌బీసీ విషయంలో సభను తప్పుదోవ పట్టించారు సీఎం రేవంత్ రెడ్డి. పదేండ్లలో కిలోమీటర్ తవ్వారు అని మొన్న ప్రెస్‌మీట్‌లో రేవంత్ చెప్పారు. ఈ పదేండ్లలో కిలోమీటరున్నర తవ్వారు అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కిలోమీటర్లు తవ్వినట్లు హరీశ్‌రావు గుర్తు చేశారు. దీన్ని సీఎం కరెక్షన్ చేసుకోవాలి. ఇంకోసారి మాట్లాడేప్పుడు అవగాహనతో మాట్లాడాలని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. నాగార్జున సాగర్ విషయంలో కూడా సీఎం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. శ్రీశైలం ఏపీ ప్రభుత్వం కంట్రోల్‌లో, నాగార్జున సాగర్‌ను తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్‌లో ఇచ్చారు. ఎన్నికలు జరిగే సమయంలో సాగర్‌ను ఏపీ కంట్రోల్‌లోకి తీసుకుంది. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సీఆర్పీఎఫ్ భద్రతలో సాగర్ ఉంది. శ్రీశైలం కూడా ఏపీ హయాంలో ఉంది. సాగర్‌ను తెలంగాణ ఆధీనంలోకి తీసుకునేందుకు కృషి చేయాలి. దీనికోసం సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## సంపాదకీయం

# కొలువుల భర్తీకి న్యాయ సవాళ్ళు

సుదీర్ఘ కాలం నిరుద్యోగుల నిరీక్షణకు తెరదించుతూ గత ప్రభుత్వం హడావుడిగా ఏకకాలంలో పెద్ద మొత్తంలో ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేసినప్పటికీ అనుకున్నంత స్థాయిలో ఉద్యోగ భర్తీ ప్రక్రియను చేపట్టడంలో మాత్రం వెనుకబడిపోయింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన పలు పరీక్షలు పేపర్ లీకేజీ కారణంగా రద్దయ్యాయి. పరీక్షా నిర్వహణపై పలు ప్రశ్నలు సంధిస్తూ కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో రెండోసారి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష సైతం రద్దయింది. ఇదిలా ఉండగా కోర్టులలో ఉన్న పలు కేసుల కారణంగా ఇప్పటికే నిర్వహించిన మరికొన్ని పరీక్షల ఫలితాలు కూడా వెలువడలేదు. మరికొన్ని పరీక్షలకు తేదీలను ప్రకటించలేదు. ఇటీవల రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసే దిశగా అడుగులు వేయడానికి సన్నద్ధమవుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే ఉన్న నోటిఫికేషన్లకు అనుబంధంగా మరికొన్ని నోటిఫికేషన్లను విడుదల చేయడంతో పాటు కొన్ని పరీక్షల తేదీలను ప్రకటించడానికి, నిర్వహించిన పరీక్షల ఫలితాలను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే విడుదలైన నోటిఫికేషన్లలో ఉన్న న్యాయపర లోపాలను సవాలు చేస్తూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ ఆటంకాలను అధిగమించకుండా ఉద్యోగ భర్తీ ప్రక్రియను మొదలు పెట్టినా ఎక్కడో ఒక చోట ఆగిపోయే ప్రమాదం ఉన్నదని, న్యాయపర చిక్కులకు పరిష్కారం చూపకుండా భర్తీ ప్రక్రియను కొనసాగించడం కత్తి మీద సాము లాంటిదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతిష్ఠాత్మకంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని చూస్తున్న కొత్త ప్రభుత్వం విడుదల చేయనున్న కొత్త అనుబంధ నోటిఫికేషన్లలో, పాత నోటిఫికేషన్లలోనూ న్యాయపర అవరోధాలు కలగకుండా సరైన సవరణలు చేసి విలువైన సమయాన్ని, డబ్బును వృథా కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆశావహ అభ్యర్థులు సైతం కోరుతున్నారు. న్యాయపర చిక్కులను తొలగించకుండా హడావుడిగా నోటిఫికేషన్లను విడుదల చేయడం వల్ల గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని వారు వాపోతున్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా మహిళా అభ్యర్థులను భర్తీ చేసేటప్పుడు వారికి హారిజంటల్ రిజర్వేషన్‌ను వర్తింపచేయాలని రాజేష్ కుమార్ దారియా కేసులో సుప్రీంకోర్టు విస్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును ఆధారంగా చేసుకుని సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22, 22ఎ లను సవరిస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక రిజర్వేషన్లు అయిన మహిళా, స్పోర్ట్ కోటా, ఎక్స్‌సర్వీస్ మెన్ కోటాలకు రోస్టర్‌లో ఎలాంటి పాయింట్స్ కేటాయించకుండా కొత్త రోస్టర్‌ను జిఒ 77 ద్వారా తీసుకురావడం జరిగింది. హారిజంటల్ అంశం మీద తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖలలో మహిళలను హారిజంటల్ విధానం ద్వారానే భర్తీ చేశారు. కానీ అందుకు భిన్నంగా ఒకపక్క టిఎస్‌పిఎస్‌సి రోస్టర్‌లో ఎలాంటి మార్పు లేకుండా మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్‌ను వర్తింప చేస్తామని చెబుతుండగా, మరోపక్క గురుకుల బోర్డు మాత్రం మహిళలను సమాంతరంగా కాకుండా నిలువుగానే భర్తీ చేస్తామని చెబుతుండడం వివాదాంశంగా మారింది. హారిజంటల్ అంశం ఇప్పటికీ కోర్టు పరిధిలో ఉండడం వల్ల నిర్వహించిన పరీక్షలకు ఫలితాలు వెలువడలేదు. ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే ఒక జిఒను తీసుకు రావడం వల్ల ఈ వివాదానికి తెరదించవచ్చు. 2022 విడుదల చేసిన గ్రూప్1 నోటిఫికేషన్‌లో పేర్కొన్న జిఒ 55 కు అనుగుణంగా రిజర్వేషన్ల వారీగా ప్రిలిమినరీ పరీక్ష నుండి మెయిన్స్‌కు 1: 50 చొప్పున ఎంపిక చేయడం కూడా వివాదానికి దారి తీసింది. గతంలో వెలువడ్డ అన్ని గ్రూప్ 1 నోటిఫికేషన్ ప్రిలిమినరీ స్థాయిలో ఎలాంటి రిజర్వేషన్లను పాటించకుండానే మెయిన్స్‌కు ఎంపిక చేసేవారు. ఇదే విషయాన్ని గతంలో బాలోజీ బదావత్ కేసులోనూ, జాఫర్ సాహెబ్ కేసులోనూ ప్రస్తావించడం జరిగింది. ఇదే విషయంపై కొంత మంది అభ్యర్థులు కోర్టును ఇప్పటికే ఆశ్రయించడం జరిగింది. కాబట్టి జిఒ 55 ను సవరణ చేయకపోతే ప్రక్రియకు బ్రేక్ పడే అవకాశం ఉంది. అట్లే రోస్టర్ లో కూడా బిసి కమ్యూనిటీలో ఉన్న ఉప వర్గాలకు గల రిజర్వేషన్ వెయిటేజ్ ప్రకారంగా స్థానాన్ని కేటాయింపు చేయలేదని వివాదం కూడా రాజుకుంటున్నది. బిసి కమ్యూనిటీకి గల మొత్తం రిజర్వేషన్‌ను రోస్టర్‌లో లెక్కించి రిజర్వేషన్ వెయిటేజ్‌ని అనుసరించి బి(10%), డి(7%), ఎ(7%), ఇ(4%), సి(1%) లకు వరుస క్రమస్థానాలు కేటాయింపు చేయాలని కొంత మంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడానికి సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా గ్రూప్ 1 కేటగిరిలో ఉన్న ఆర్‌టిఒ పోస్టుకు కనీస అర్హత డిగ్రీకి బదులుగా జిఒ 7 ద్వారా దాని కనీస అర్హతను మెకానికల్ ఇంజినీరింగ్/ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ అర్హతగా మార్చడం కూడా వివాదానికి తెర లేచింది. సాధారణ పరిపాలన విభాగానికి చెందిన పోస్టులకు ప్రత్యేక సాంకేతిక అర్హత అక్కర్లేదనేది కొంత మంది అభ్యర్థులు వాదిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది అభ్యర్థులు కోర్టును సైతం ఆశ్రయించారని తెలుస్తున్నది. కొత్త ప్రభుత్వం కోర్టు పరిధిలో ఉన్న ఈ వివాదాలన్నింటికీ ముగింపు పలికి ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే దిశగా ప్రయత్నం చేసి విలువైన సమయాన్ని, డబ్బును వృథా కాకుండా చూడాలని అభ్యర్థులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం నిలబడి పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు వేస్తుందని ఆశిద్దాం!

# గృహ హింసపై అవగాహన ఏదీ?



భారత దేశంలో స్త్రీల పైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా.. న్యాయ వ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా.. హింసకు గురయ్యే వారి సంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహహింస చట్టం చాలా వరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసిన వాళ్ళను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు (43/2005 చట్టం) రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 26 అక్టోబర్ 2006 నుండి అమల్లోకి వచ్చింది భార్యను వేధించే భర్తపైనే గృహహింస కేసు పెట్టడం కాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. ఒక వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు. గృహ హింసకు గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ లేదా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమే కాదు.. సివిల్ కేసు పెట్టే అవకాశం కూడా ఉంటుంది.

గృహ హింస బాధితులు కేసు ఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి.. ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్ట్ తయారు చేస్తారు. ఈ రిపోర్ట్ నే ఇన్సిడెంట్ రిపోర్ట్ అంటారు. గృహ హింస బారిన పడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహ హింస నిరోధక చట్టం తీసుకొచ్చింది. అంతేకాదు.. సెక్షన్ 498ఎ, 406, 323, 354 ల ప్రకారం గృహ హింస కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. ఈ నిందితుల్లో ఆడవారు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది.కేవలం వివాహం అయిన మహిళలకే కాకుండా లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లి పోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్ జీబీటీ లకు కూడా రక్షణ ఉంటుంది. గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి. గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా.. ఎందుకోసమైన ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరో వ్యక్తి ముఖ్యంగా స్త్రీలను హింసిస్తే వారికి వర్తించే చట్టం.

మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో గృహహింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ ధరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సెలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయి. 18 ఏళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే.. సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తిని వివాహం చేసుకోవడానికి వీల్లేదు. అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతో కాక మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు. మగవారిపై కూడా గృహ హింస జరగొచ్చు. ఆలాంటప్పుడు వారు వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది.

# భారత్‌కు డిజిటల్ ఇండియా హంగులు




విపత్తుల దోబూచులాట మానవాళిని వణికిస్తున్నాయి. అలల భయాలు, వైరస్ వేరియంట్ల బహుముఖీన విధ్వంస రచనలకు తెరల మీదకు వస్తూపోతున్నాయి. చమురు ధరలు చుక్కల్లో చేరాయి. ఉక్రెయిన్, రష్యా/ఇజ్రాయిల్-హమాస్ యుద్ధ మేఘాలు పిడుగులను కురిపిస్తూనే ఉన్నాయి. అయినా భారతదేశం భవ్యంగా వెలుగులు చిమ్మడానికి, ప్రగతి పథంలో పరుగులిడడానికి ఉత్సాహపడుతూనే ఉన్నది. విశ్వం కరోనాతో గజగజ వణికిన వేళ కూడా, ఇండియా వైరస్ వైరి పోరులో ధైర్యంగా నిలబడి కరోనాను కట్టడి చేస్తూ సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తూనే ప్రపంచ దేశాలకు మార్గదర్శిలా సగర్వంగా నిలబడింది, వడివడిగా సాగుతోంది. అన్ని ప్రతికూలతల నడుమ అత్యంత వేగంగా 9.2 శాతం ఆర్థికాభివృద్ధిని నమోదు చేసుకుంటూ, 630 బిలియన్ డాలర్ల విదేశీ నిల్వలు, అదుపులో ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్/కార్పొరేట్ల ఆశాజనక ఫలితాలు, 93 శాతం అర్హులకు తొలి టీకా డోసు కరోనా టీకాలు అందించడం భారత్ సాధించిన ఓ అపూర్వ విజయమే.

ఎంత ప్రగతి సాధించినా అధిక జనాభా కలిగిన భారతాన్ని బహు బాధలు వెంటాడుతూనే ఉన్నాయి. నిరుద్యోగం, పేదరికం, అవిద్య లాంటి సామాజిక అంశాలు దేశ ప్రగతికి అడ్డుపడుతూనే ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ రేటు 7.2 శాతంగా అంచనా వేసినా వాస్తవం కడు ప్రమాదకర స్థాయిలోనే ఉందనేది నమ్మలేని నిజం అని నమ్మాలి. ఆధునిక భారత నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయి చేయు కలిపి నడవవలసి ఉంది. కేంద్ర ప్రతిపాదించిన 'పియం గతిశక్తి' పథకం మాధ్యమంగా మౌళిక వనరుల కల్పనలో భాగంగా రోడ్లు, రైల్వేలు, ఏయిర్ పోర్టులు, రాబోయే మూడేళ్లలో 100 మల్టీ-మోడల్ కార్గో టర్మినల్స్ వంటి వసతులను ఏర్పాటు చేస్తూ రవాణా వ్యవస్థను సరళతరం చేయనున్నారు. మల్టీ-మోడల్ కనెక్టివిటీ వేదికగా మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా వసతులు కల్పిస్తూ ప్రయాణ సమయాన్ని తగ్గించనున్నారు. దేశవ్యాప్తంగా 400 వందేమాతరం రైళ్లు, 25,000 కిమీ నేషనల్ హైవే నెట్‌వర్క్‌లను ప్రవేశ పెడుతున్నారు. వివిధ మంత్రిత్వశాఖల సమగ్రత (కాంప్రహెన్సివ్‌నెస్), ప్రాజెక్టుల ప్రాధాన్యతలు (ప్రియారిటైజేషన్), సర్వోత్తమీకరణం (ఆప్టిమైజేషన్), సమకాలీకరణ (సింక్రొనైజేషన్), విశ్లేషణాత్మకం (అనలిటికల్), క్రియాశీలత (డైనమిక్) అనబడే ఆరు 6 సూత్రాల ఆధారంగా పియం గతిశక్తిని శీఘ్రగతిన అమలు చేయనున్నారు.

కంద్ర ప్రభుత్వ జాబితాలో అధిక ప్రాధాన్యత పొందిన అంశంగా రెండవ దశ డిజిటల్ ఇండియా 2.0 ప్రస్తావించబడింది. జాతీయ డిజిటల్ గ్రంధాలయాలు, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ, ఈ-పాస్‌పోర్టులు, డిజిటల్ యూనివర్సిటీ, డిజిటల్ బ్యాంకింగ్, డ్రోన్ ఇన్ ఫార్మ్ సెక్టార్, డాటా స్టోరేజ్ సెంటర్, గ్రామాలకు బ్రాడ్‌బ్యాండ్/మొబైల్ ఇంటర్నెట్, చవకైన మొబైల్ చార్జిజర్జిస్, టల్ స్థిరాస్తి భూ రికార్డుల వివరాలు, 5జి స్పెక్ట్రమ్ వేలం, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ లాంటి పథకాలు దేశ డిజిటల్ సామర్థ్యంతో పాటు ఉద్యోగ విస్తరణలో ఎంతో దోహదపడతాయని ఆశిస్తున్నారు. దేశ జనాభాలో 50 శాతం పట్టణ ప్రాంతాల్లో నివసిస్తుండంతో పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా సముచితంగా ఉంది. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 1.5 లక్షల పోస్ట్ ఆఫీసులను కోర్ బ్యాంకింగ్ వ్యవస్థలుగా మారుతున్నాయి. 75-ఏండ్ల స్వాతంత్ర్య భారతంలోని 75 జిల్లాల్లో 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లు వస్తున్నాయి. స్టార్ట్‌అప్స్‌కు డ్రోన్ శక్తి ద్వారా టాక్స్ మినహాయింపులు పొడిగించడం కూడా జరిగింది. యంయస్‌యంఈ పోర్టల్స్ ద్వారా రుణ పెట్టుబడులను అందిస్తున్నారు. గ్రీన్ బాండ్లను విడుదల చేయడం, 5జీ సేవలను 2025 లోగా గ్రామాలకు అందుబాటులోకి తేవడానికి అంకురార్పణ జరిగి పోతోంది. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ఈ-ప్రయోగశాలల ఏర్పాటు దిశగా డిజిటల్ యూనివర్సిటీ నిర్మాణం, నేషనల్ డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌లను ప్రతిపాదించడం హర్షదాయకం. డిజిటల్ ఇండియా 2.0 ముందడుగుతో పాటు పియం గతిశక్తి పథకం ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యపడినప్పటికీ సామాజిక రంగాలైన విద్య, వైద్యం, పేదరిక నిర్మూలన లాంటి అంశాలకు తగిన కేటాయింపులు జరిగితేనే భారతదేశ భాగ్యం వికసిస్తుందనే విశ్వాసంతో పౌరసమాజం ఆశావహ దృష్టితో ఎదురుచూస్తున్నది.

## రేషన్ షాపుల్లోనూ ఆన్‌లైన్ విక్రయాలు



**హైదరాబాద్ :** రేషన్ షాపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ కంపెనీలు రానున్న రోజుల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి రావచ్చు. నాణ్యమైన నిత్యావసర వస్తువులను ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయించవచ్చా అన్న విషయంపై ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రయోగం చేస్తోంది. టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ ప్రకారం, ాఔఆఅలో, చౌక ధరల దుకాణాల ద్వారా ఆన్‌లైన్‌లో వినియోగదారు ఉత్పత్తులను (సబ్బులు, షాంపూలు వంటివి) విక్రయించే ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం టేబుల్ మీద ఉంది. ాఔఆఅ అనేది కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్. దీనిని ఇ-కామర్స్ జఖఎ అని కూడా పిలుస్తారు. మన దేశంలో ఇ-కామర్స్ రంగంలో పాతుకుపోయిన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి కంపెనీల ఆధిపత్యానికి ముగింపు పలికేందుకు ాఔఆఅని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.రేషన్ షాప్ లేదా చౌక ధరల దుకాణంలో నిరుపేదల కోసం బియ్యం, గోధుమలు, తృణధాన్యాలు, పప్పులు, పంచదార, మరికొన్ని వస్తువులను అతి తక్కువ ధరలకు కేంద్ర ప్రభుత్వం విక్రయిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (ఖఆూ) కింద రేషన్ షాపులు పని చేస్తున్నాయి. ప్రస్తుతం మన దేశంలో ఐదున్నర లక్షలకు పైగా పీడీఎస్ దుకాణాలు పని చేస్తున్నాయి, 80 కోట్లకు పైగా ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ఇంత పెద్ద ప్రజా పంపిణీల నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుని, కన్జ్యూమర్ ప్రొడక్ట్స్‌ను ఆన్‌లైన్ ఆర్డర్ల ద్వారా అందించే పనిని కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది. హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా, హమీర్‌పూర్ జిల్లాల్లో ఈ ప్రయోగం కొనసాగుతోంది.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పరీక్ష విజయవంతమైతే, రానున్న రోజుల్లో ప్రజలు పీడీఎస్ షాపుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అనేక రకాల వస్తువులను కొనుగోలు చేయవచ్చు. టూత్ బ్రష్‌లు, సబ్బులు, షాంపూలు వంటివి ఆ దుకాణాల్లో అందుబాటులో ఉండవచ్చు. ఇదే జరిగితే, ాఔఆఅ ఃఖఆూ నెట్‌వర్క్ కలిసి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ కంపెనీలకు గట్టి సవాలు విసురుతాయి.ఆన్‌లైన్ పథకం పరీక్ష 11 చౌక ధరల దుకాణాల నుంచి ప్రారంభమైంది. కేంద్ర ఆహార శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రా ఈ స్కీమ్‌ను ప్రారంభించారు. ఈ ప్రయోగం ప్రజాదరణ పొంది, విజయవంతమైతే.. ఆ తర్వాత మొత్తం హిమాచల్ ప్రదేశ్‌లో అమలు చేస్తారు. అక్కడి నుంచి దశలవారీగా మొత్తం దేశానికి విస్తరిస్తారు. ఈ పథకం అమలుతో ాఔఆఅ పరిధి కూడా పెరుగుతుందని భావిస్తున్నారు.

## మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు




**హైదరాబాద్ :** దేశంలో మళ్లీ కరోనా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. గడిచిన కొన్నాళ్లుగా కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదు తగ్గుముఖం పెట్టింది. రెండు నెలలు కిందట కొత్త వేరియంట్ ప్రపంచంలోని అనేక దేశాల్లో వ్యాప్తి చెందింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలను అలెర్ట్ చేసింది. విదేశాల నుంచి వచ్చే వారికి కొవిడ్ పరీక్షలు నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. కేంద్ర హెచ్చరికలతో అప్రమత్తమైన రాష్ట్రాలు భారీ ఎతత్తున పరీక్షలు నిర్వహించాయి. కొవిడ్ పాజిటివ్ వచ్చిన వారి నుంచి మరోసారి నమూనాలు సేకరించి కొత్త వేరియంట్ నిర్ధారణకు దేశంలోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లకు పంపించారు. కొత్త కేసులు నమోదు తగ్గుముఖం పట్టడం, కొత్త వేరియంట్ ప్రభావం దేశంలో పెద్దగా కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే, మళ్లీ రెండు నెలలు తరువాత దేశంలో ఒక్కసారిగా కొవిడ్ కేసులు భారీగా పెరిగాయి. బుధవారం ఒక్కరోజే దేశ వ్యాప్తంగా 157 మందికి కరోనా వైరస్ సోకినట్లు కేంద్రం వెల్లడించింది. ఇవి భారీ కేసులు కానప్పటికీ ఈ మధ్యకాలంలో ఒక్కరోజు వ్యవధిలో నమోదైన అత్యధిక కేసులు కావడంతో కేంద్రం ఈ వివరాలను వెల్లడించింది. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇప్పటికీ కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. నాలుగు రోజులకు మించి జ్వరం, దగ్గు, ఇతర లక్షణాలు ఉండి, మందులు వాడుతున్నా తగ్గని వారికి కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా పరీక్షలు నిర్వహించిన వారికి అవసరమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వాలు ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా కొవిడ్ ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేశారు. ఆస్పత్రుల్లో చేరాల్సిన అవసరం లేని వారిని ఇళ్ల వద్దే హోమ్ ఐసోలేషన్‌లో ఉంచి మానిటరింగ్ చేస్తున్నారు. ఏపీలోనూ ప్రతిరోజూ పదుల సంఖ్యలో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆరోగ్యశాఖ అదికారులు చెబుతున్నారు. కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గతంలో మాదిరిగానే జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. కొత్త కేసులు అధికంగా నమోదవుతున్న ప్రాంతాల్లోని ప్రజలు సమూహాలకు దూరంగా ఉండడం, మాస్క్ ధరించడం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

## అంతా కేటీఆరే



**హైదరాబాద్ :** ఫార్ములా ఈ-రేసింగ్ వ్యవహారంపై ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు రెవెన్యూ స్పెషల్ సీఎస్ అరవింద్ కుమార్ రిప్లై ఇచ్చారు. మొత్తం 9 ప్రశ్నలకు తన రిపోర్ట్‌లో సమాధానం ఇచ్చారు అరవింద్ కుమార్. సీజన్-9, 10 రేసింగ్‌లు నిర్వహించేందుకు.. జనవరి-2022లో ఈఇాతో ఒప్పందం చేసుకున్నట్టు చెప్పారు. ఈ ఒప్పందానికి పూర్తి బాధ్యత నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్‌దేనని తన రిప్లైలో స్పష్టం చేశారు. 2023, ఫిబ్రవరి 10,11 తేదీల్లో సీజన్-9 రేసింగ్ నిర్వహించామని వివరించారు..అరవింద్ కుమార్. సీజన్-10 హోస్ట్ సిటీగా హైదరాబాద్‌ను పోటీలో పెట్టాలని కేటీఆర్ నిర్ణయించారని..అయితే ప్రమోటర్లు ముందుకు రాకపోవడంతో.. ఊఓఆం బాధ్యత తీసుకోవాలని చెప్పారని అరవింద్ కుమార్ వివరించారు .హోస్ట్‌సిటీ కోసం రెండు విడతల్లో రూ.53 కోట్లు చెల్లింపులు జరిగినట్టు తన వివరణలో చెప్పారు. తొలి విడతలో 45 కోట్లు చెల్లించగా..పన్నుల రూపంలో మరో 8 కోట్లు చెల్లించినట్టు చెప్పారు. కేటీఆర్ ఆదేశాలతోనే 2023 అక్టోబర్ 5, 11 తేదీల్లో చెల్లింపులు జరిగాయన్నారు. ఫార్ములా ఈ-రేసింగ్‌కు సంబంధించిన ప్రతి నిర్ణయం కేటీఆర్‌దేనని.. కేటీఆర్ ఆదేశాలతోనే సెప్టెంబర్ 25, 2023లో ఈఇాతో సీజన్ 10 కు ఒప్పందం చేసుకున్నామని అరవింద్ కుమార్ రిప్లై ఇచ్చారు.

# సదాశివపేట బల్దియాలో నెగ్గిన అవిశ్వాసం





**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పురపోరులో శుక్రవారం అవిశ్వాసం నెగ్గింది. చైర్మన్ పిల్లోడు జయమ్మ పై 26 మంది వార్డు సభ్యులకు గాను 22 మంది సభ్యులు పార్టీలకు అతీతంగా చైర్మన్ పిల్లోడు జయమ్మ పై అవిశ్వాసం నిరూపణ సంతకాల సేకరణతో ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆర్డిఓ సమక్షంలో 26 మంది వార్డు సభ్యులకు అవిశ్వాసానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. దీంతో సంబంధిత జిల్లా కలెక్టర్ వివరాలు తెలిపియున్నామని త్వరలోనే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కొత్త పురపాలక సంఘం చైర్మన్ ఎవరన్నది త్వరలో కలెక్టర్ ఆదేశానుసారం నిర్ణయం ఉంటుందని ఆర్డిఓ రవీందర్ రెడ్డి వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి తో పాటు సదాశివపేట ఎమ్మార్వో, పురపాలక సంఘం చైర్మన్ తో పాటు అధికారులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్







**24 కేజీల గంజాయి స్వాధీనం**

**40 వేల నగదు, పది సెల్ ఫోన్లు, మూడు వాహనాలు స్వాధీనం**

**వాస్తవ నేస్తం,నిర్మల్:** అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. డిఎస్పీ గంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మూడు వాహనాలు నిషేధిత గంజాయి హైదరాబాదు నుండి నిర్మల్ వైపు వస్తుందని ముందస్తు సమాచారం మేరకు జిల్లాలోని కొండాపూర్ జంక్షన్ వద్ద అనుమానస్పదంగా వెళుతున్న బొలెరో వాహనం కూడా కారణం పట్టుకుని తనిఖీలు చేయగా నిషేధిత గంజాయి పట్టుబడింది అన్నారు. గంజాయి తరలిస్తున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. పట్టు పడిన 24.8 కేజీల గంజాయి విలువ దాదాపు రూ.6లక్షల 20 వేలు ఉంటుందన్నారు. నిందితులు గంజాయిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమ సంపాదన కోసం అధిక ధరకు విక్రయిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు.

# కొత్త ప్రాజెక్టులకు బ్రేక్



**నిజామాబాద్ :** తెలంగాణ ఆర్థిక పరిస్థితి సరిగా లేవని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... హైదరాబాద్‌లో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులకు బ్రేక్ వేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. అయితే.. చివరి దశలో ఉన్న ప్రాజెక్టు పనులను మాత్రం పూర్తి చేయాలని ఆదేశించింది. చివరి దశలో ఉన్నవాటికే నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. అయితే.. మెట్రో రెండో దశ పనులు, మూసీ సుందరీకరణ పనులు మాత్రం ఆటంకం లేకుండా నిర్వహించాలని ఆదేశించింది కాంగ్రెస్ ప్రభుత్వం. పీపీపీ కింద లేదా రుణం తీసుకుని ఈ రెండు ప్రాజెక్టులు పూర్తిచేయబోతోంది కాంగ్రెస్ సర్కార్. దీంతో మూడు,నాలుగు నెలల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు అధికారులు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని ఆరోపిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని... ఆర్థిక శాఖపై శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఈ పరిస్థితుల్లో... ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో ఇచ్చిన హామీల అమలు కాంగ్రెస్‌కు కత్తి మీద సాములా మారింది. పార్లమెంట్ ఎన్నికలలోపు ఆ హామీలు చేయకపోతే... ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. అలా జరగకుండా... ఇచ్చిన మాట ప్రకారం హామీల అమలుపై దృషిపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. అందుకు కావాల్సిన నిధుల సేకరణ కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఆ పరిస్థితిలో... స్థానిక సంస్థల్లో భారీ ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ , హెచ్ఎండీఏ జలమండలిలో దాదాపు 15వేల కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మొదలుపెట్టాల్సి ఉంది. బల్దియా పరిధిలో సమగ్ర రోడ్ల అభివృద్ధి పథకం రెండో దశ కింద దాదాపు రూ.3వేల కోట్లతో కొత్తగా రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణం చేయాల్సి ఉంది. మొదటి దశలో మరో రూ.2వేల కోట్లతో పనులు మొదలుపెట్టాలి. అయితే... వీటన్నింటికి నిధుల కొరత సమస్యగా మారింది. సంక్షేమ పథకాలే నిధులు సేకరించడం కష్టంగా మారిన పరిస్థితులు... కొత్త ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం ప్రశ్నార్థకమే. దీంతో ప్రభుత్వం... కొత్త ప్రాజెక్టులకు బ్రేక్ వేసింది. మొదటి దశలో చివరి దశకు వచ్చి ఆగిపోయిన వంతెనలతోపాటు మిగిలిన ప్రాజెక్టుకు కొంతమేర రుణం తీసుకుని పూర్తిచేయాలని నిర్ణయించారు. ఇక... 30వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో దాదాపు 20వేల ఇళ్లకు... 60 నుంచి 70శాతం పనులు పూర్తయ్యాయి. మిగతావి పది నుంచి 20 శాతమే పూర్తయ్యాయి. అందులో 60శాతం పనులు దాటినవి మాత్రమే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని నిర్ణయించింది కాంగ్రెస్ ప్రభుత్వం. నాలాల విస్తరణ, కొత్త నాలాల తవ్వకం వంటి ప్రాజెక్టుల్లో కొత్త పనులను ఇప్పటికే చేపట్టవద్దని అధికారులను ఆదేశించింది. ఈ పరిస్థితుల్లో.... జలమండలిలో కూడా కీలకమైన ప్రాజెక్టుల నిర్మాణం కొన్నాళ్లు ఆగిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మురికివాడల శుద్ధి ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నారు. ప్రధాన పైపులైన్‌ను కలిపే రింగ్‌మెయిన్ ప్రాజెక్టు నిర్మాణం కొంత భాగం పూర్తిచేసి నిధుల కొరతతో నిలిపివేశారు. దీని పూర్తికి మరో రూ.3 వేల కోట్లు అవసరమని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. దీంతో ఇప్పట్లో ఇది మొదలయ్యే అవకాశం లేదని అధికారులు చెప్తున్నారు. హెచ్ఎండీఏ దాదాపు రూ.5 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టులు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో భూములు అమ్మగా వచ్చిన నిధులతో పాటు సంస్థ ఖజానాలో ఉన్నవి కూడా ప్రభుత్వ ఖజానాలోకి జమచేశారు. ఇప్పుడీ ఆ సంస్థ ప్రాజెక్టులకూ నిధులిచ్చే అవకాశం లేదని అధికారులు తెలిపారు. వచ్చే నాలుగు నెలల్లో మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పనులపై మాత్రమే సర్కారు దృష్టి పెట్టనుంది. అవి మినహా... మిగిలిన కొత్త ప్రాజెక్టులు ఇప్పట్లో మొదలయ్యే అవకాశమే లేదు.

# స్థానిక వార్తలు

## అక్రమాలపై ఐసిడిఐఎస్ కార్యాలయంలో విచారణ




**వాస్తవ నేస్తం,ముథోల్:** నియోజకవర్గ కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో 2016-17 సం. లోజరిగిన అక్రమాలపై ఆర్జెడి మోతి శుక్రవారం విచారణ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ.. గతంలో పని చేసిన సీడీపీవో సుగుణ పై 200లు బియ్యం బ్యాగుల అవకతవకలపై విచారణ కై వచ్చినట్లు వివరించారు. ఇది వరకు పలు పర్యాయాలు విచారణ జరిగినట్లు తెలిపారు. ఈ విచారణలో పూర్తి స్థాయి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, నివేదికను సంబంధిత కమిషినర్ కు పంపనున్నట్లు తెలిపారు.

## సీఐని సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ కుమార్ సార్ ని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరబోయిన నరేష్, కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యనగండ్ల నరేందర్, తోరి యాదగిరి, మల్లేష్ యాదవ్, రోయపల్లి రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలే అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పులిమామిడి రాజు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** గావ్ చలో ఘర్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా సదశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం, పాతకేరి యందు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. భారత్ రైస్ పేరుతో కేవలం 29 రూపాయలకే బియ్యం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మణికరావు, పట్టణ అధ్యక్షులు శ్రీవివాస్, నర్సింహా గౌడ్, బీజేపీ నాయకులు ఇటిక్యాల రాజు, రామన్న, సాయి కిరణ్, పరశురామ్, అంజన్న, నల్ల మనోహర్, చాపల మహేష్, విట్టల్, శేఖర్ మరియు పీఎంర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బాటిల్స్ లేదా క్యాన్లలో పెట్రోల్ పోయుటకు అనుమతి లేదు

**- ఎస్పీ చెన్నూరి రూపేష్**




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ప్రతి పెట్రోల్ బంక్ నందు హై రెజల్యూషన్ కలిగిన సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పెట్రోల్ బంక్ యజమానులకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ కొనుక్కొని కొంతమంది నేరస్తులు పలురకాల నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో గల పెట్రోల్ బంక్ యజమానులు పెట్రోలియం యాక్ట్ 2002 ప్రకారం పెట్రోల్ ను ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పోయడానికి అనుమతి లేదన్నారు. వాహనాల ట్యాంక్ నందు మాత్రమే పోయాలి అన్నారు. ఎవరైనా పై చట్టాన్ని ఉల్లంగించి, బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ పోసినట్లైతే అట్టి పెట్రోల్ బంక్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పెట్రోల్ బంక్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా బాటిల్స్ నందు పెట్రోల్ పోయాలని బలవంతం చేసినట్లైతే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వలని అన్నారు.

# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరిదీ సమిష్టి బాధ్యత

### కోదాడ డిఎస్పి ప్రకాష్

**వాస్తవ నేస్తం,కోదాడ:** రోడ్డు నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని కోదాడ డిఎస్పి ప్రకాష్, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ బాబు లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ 35వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో వారు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. 80 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతో ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై లారీ యజమానులకు, డ్రైవర్లకు వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, ఎస్సై. యాదవేందర్ రెడ్డి, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగల. నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, తూనం కృష్ణ, యలమందల నరసయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, గుండపునేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు, అలేటి రాంబాబు, పెద్ది అంజయ్య రఫీ, తదితరులు పాల్గొన్నారు.




# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలోని గ్రామపంచాయితీ భవన సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన వివేకానంద గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు, విజ్ఞానానికి నిలయాలని అన్నారు. గ్రామస్తుల సహకారంతో యువత గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని రానున్న పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో గ్రంథాలయం ప్రారంభించుకోవడం సంతోషకరమని, యువత ఉన్నతంగా ఎదిగేందుకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానన్నారు. అంతకుముందు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకం లబ్ధిదారుల వివరాల పరిశీలన ప్రక్రియను పరిశీలించి, ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తున్న వివరాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజలు సరైన వివరాలు అందించి సర్వే బృందాలకు సహకరించాలని కోరారు. కార్యక్రమ అనంతరం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా గ్రామంలో పర్యటించి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, నర్సరీ, సేగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, తడిపొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేగ్రిగేషన్ షెడ్ కు తరలించాలన్నారు. ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రపరచుకోవాలని, కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈఈ మహావీర్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపిడిఓ రమాకాంత్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ చెరువును అధికారులతో పరిశీలన బండి రమేష్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** నియోజకవర్గం పరిధిలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేసి స్థిర నివాసలు ఏర్పర్చడంవలన బుగర్భజలాలు అవిరావుతున్నాయని వాటిని కాపాడవలసిన బాద్యత సంబంధిత అధికారులకు ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. బాలాజినగర్ డివిజన్ లోని మైసమ్మ చెరువును పరిశీలించడానికి మండల రెవెన్యూ అధికారి స్వామి, నీటిపారుదల శాఖ అధికారి లక్ష్మినారాయణ, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మల్లేశం సందర్శించి కబ్జాలు జరిగాయాని గుర్తించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి బౌండరీలను ఏర్పాటు చేస్తామని అన్నారు, కబ్జాల్లో వున్నా ఎలాంటి వారినైనా నిర్ధాక్షిణ్యంగా కలిచేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు. గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మాజీ కార్పొరేటర్ సయ్యద్ బాబు, మాజీ కాన్సిలర్ లక్ష్మయ్య, తూము సంతోష్, చున్ను పాషా, నయీమ్ మొహ్మద్, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## ఆడపిల్లల తండ్రి...!

ఆ కుటుంబం
"ఒక ఆరని నిప్పుల కుంపటి"
అక్కడ అన్ని సమస్యలే...
నిముష నిముషం నిట్టూర్పులే...

ఆడపిల్ల పెళ్ళి
"ఒక అగ్ని పరీక్ష"...
"మంచి సంబంధం"
"ఒక మధుర స్వప్నం"..
"కోరినంత కట్నం
"యివ్వడం కొండంత త్యాగం"...

కాని...కన్నకలలే కల్లలైతే...
విధి ఓ విషపు నవ్వు నవ్వితే...
"కారుచీకటిలో కురిసేది కన్నీటి వర్షం"

అందుకే...ఈ అనంత విశ్వంలో
"అభాగ్యుడొక్కడే...ఆడపిల్లల తండ్రి"

**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**చరవాణి...9110784502**
**కవిత.....??**



## ఎల్ఐసి క్యూ3 లాభాల్లో 49 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) డిసెంబర్తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 49 శాతం వృద్ధితో రూ.9,444 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.6,334 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.1.11 లక్షల కోట్లుగా ఉన్న నికర ప్రీమియం ఆదాయం.. గడిచిన క్యూ3లో 5 శాతం పెరిగి రూ.1.17 లక్షల కోట్లకు చేరింది. 2023-24కు గాను ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్పై రూ.4 మధ్యంతర డివిడెండ్ను అందించడానికి సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 21వ తేదిని రికార్డ్ తేదిగా పేర్కొంది. ఆ తర్వాత 30 రోజుల్లోగా డివిడెండ్ను చెల్లించనుంది. దేశంలో రెండు డజన్ల పైగా బీమా కంపెనీలు ఉన్నప్పటికీ.. ఇప్పటికీ తొలి ఏడాది ప్రీమియం ఆదాయంలో ఎల్ఐసి 58.90 శాతం మార్కెట్ వాటాతో మార్కెట్ లీడర్గా కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది మాసాల్లో ఎల్ఐసి నికర లాభాలు రూ.26,913 కోట్లుగా నమోదయ్యాయి.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

# నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం: ముధోల్ సీఐ మల్లేష్





**వాస్తవ నేస్తం,ముధోల్:** నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ముధోల్ సీఐ మల్లేష్ అన్నారు. ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో శుక్రవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ సీఐ మల్లేష్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా ప్రజలకి రక్షణ, భద్రత భావం కల్పించాలనే ఉదేశ్యమని అన్నారు. గ్రామంలో ఎవరైనా వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే సమాచారం అందించాలని అన్నారు. సరియైన ధ్రువీకరణ పత్రాలు, సరైన నెంబర్ ప్లేట్లు లేని మోటార్ సైకిల్ 111, ఫోర్ వీలర్ 3, త్రి వీలర్ 1 వాహనాలు సీజ్ చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాహనాలకు ఆర్సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాయికిరణ్, కె. గణేష్,ముధోల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది, టీఎస్ ఎస్పీ బాటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోశాలలో గో సేవ చేసుకున్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ గోశాలలో గో సేవలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. గోశాల అభివృద్ధికి, నిజాంపేట్ మార్కెట్ మిత్ర మండలి వారికీ ఎటువంటి అవసరం వచ్చిన వారికీ ఎల్లప్పుడు తోడుగా ఉంటాను హామీ ఇచ్చారు. గోశాలలో గో సేవ చేయడం పుణ్య కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మార్కెట్ మిత్ర మండలి సభ్యులు, మార్వాడి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** కెపిహెచ్చి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శుక్రవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్లో పెండింగ్లో ఉన్న పనులకు సంబంధించి వివరాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేపీహెచ్బీ డివిజన్లోని ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని పలు సిసి రోడ్లు, నీటి పైప్లైన్లు, అనేక పార్కులు ఏర్పాటు చేసుకున్నం అని కొన్ని కొన్నిచోట్ల అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కి వినతిపత్రం సమర్పించామని తెలిపారు.

## బాగ్అమీర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు, సమస్యలపై పర్యవేక్షణ



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సూచన మేరకు నియోజకవర్గం నాయకులు విద్యకల్పన గౌడ్, ఏకాంత్ గౌడ్ లు, వివేకానంద నగర్ డివిజన్ లోని బాగ్అమీర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని సమస్యలను తెలుసు కోవడంతో పాటు, విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఏకాంత్ గౌడ్ మాట్లాడుతు గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంపాలనలో నిర్వహణ లోపం వల్ల ప్రభుత్వ పాఠశాలలో అనేకసమస్యలు ఉన్నాయి అన్నరు. బాగ్అమీర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న బాత్రూంలు జామ్అయిపోయాయని, స్కృవేంజర్ లేకపోవడం వట్టి సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్, దయాకర్ రెడ్డి, మార్లశ్రీను, బొట్టుశ్రీను, శృతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నభావు సాటే విగ్రహానికి విరాళాల సేకరణ



**వాస్తవ నేస్తం,ముధోల్:** తానూర్ మండలంలోని ఉమ్రి(కె) గ్రామంలో ఫిబ్రవరి 25న అన్నభావు సాటే విగ్రహ ప్రతిష్టాపన కొరకు విరాళాలు సేకరిస్తున్నామని ముదోల్ తాలూకా అన్నభావు సాటే అధ్యక్షులు ఉత్తం భలేరావు తెలిపారు. శుక్రవారం తానుర్ మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి జాదవ్ పోతాజీ పటేల్ విగ్రహ నిర్మాణం కోసం రూ.11 వేలు వేల రూపాయలు విరాళం ఇచ్చారని తెలిపారు. వీరికి అన్నభావు సాటే కమిటీ తరపున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉత్తంభలే రావు, జాదవ్ శివాజీ పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలింకర్ గంగాదర్, మాజీ సర్పంచ్ రాములు, తానూర్ విడిసి కార్యదర్శి టక్కన్ రాజ్ కుమార్, బాబు, లక్ష్మణ్, శ్రీకాంత్, సాయినాథ్, అన్నబావుసాటే కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండల కేంద్రంలో మారుమూల గ్రామాల్లో రాత్రింబవళ్లు పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలని నిర్మల్ జిల్లా ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ అన్నారు. శుక్రవారం లోకేశ్వరం మండల కేంద్రంలో డివిజన్ క్యాలెండర్ ను మండల ఆర్ఎంపి లతో కలిసి ఆవిష్కరించారు. డివిజన్ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేసి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆర్ఎంపి, పిఎంపి వైద్యులను గుర్తించి శిక్షణ అందించి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలలో అర్హులైన ఆర్ఎంపీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, మండల అధ్యక్షుడు రాజేశ్వర్, కార్యదర్శి భోజన్న, గంగాధర్, విక్రమ్, మండల ఆర్ఎంపీలు, తదితరులు పాల్గొన్నారు.

## యువ పాత్రికేయులకు ఆదర్శం ఆకుల మురళీ గౌడ్



వాస్తవ నేస్తం,ముధోల్: యువ పాత్రికేయులకు ఆదర్శం ఆకుల మురళి గౌడ్ అని ముధోల్ మండల గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు చాతరాజు దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి ప్రముఖ దినపత్రికల్లో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉన్నారని తెలిపారు. నిత్య జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి యువ పాత్రికేయులను ప్రోత్సహించారన్నారు.

## కుబీర్ మండలంలో పర్యటించిన ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,ముధోల్:** కుబీర్ మండలంలో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ శుక్రవారం పర్యటించారు. మండల నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని బలపరచాలని, కార్యకర్తలు, నాయకులు ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

### - ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



**వాస్తవ నేస్తం,ముధోల్:** ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అధ్యక్షతన భైంసా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ ఎల్లప్పుడు కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయామని అధైర్య పడకుండా ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి అభినవ్‌కి అండగా కాంగ్రెస్ నాయకులు

### - ఎమ్మెల్యే తర్వాత రూ.20 వేల ఆర్థిక సాయం



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన అంగన్వాడి కేంద్రంలో ఇటీవల పప్పు కుక్కర్ పేలడంతో నీలం అభినవ్ కి గాయాలు అయ్యాయి. వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని రైన్బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్ర గాయాలైన అభినవ్ ఇంకా ఆసుపత్రిలోనే ఉండడంతో ఇట్టి విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిన్నారికి అండగా నిలవాలని మండల నాయకులకు ఆదేశించారు. దీంతో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నాయకులతో కలిసి చిన్నారి అభినవ్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇంకా వైద్య ఖర్చులు నిమిత్తం అవసరం ఉంటే కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుగుల గోపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల యూత్ అధ్యక్షులు నాగుల్ మీరా, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, డేగ కొండయ్య ,బుర్ర నరసింహారెడ్డి, రాఘవరెడ్డి , ఈదుల కృష్ణయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ దేవరకొండతో చేతులు కలుపనున్న బోయపాటి?



టాలీవుడ్ మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ల కాంబోలో త్వరలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంతకుముందు సరైనోడు సినిమా రాగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుంగా అల్లు అర్జున్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇక 2016 తర్వాత అల్లు అరవింద్, బోయపాటి చేతులు కలుపుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట అల్లు అర్జున్‌తో ఈ సినిమా ఉండబోతుందని అందరూ అందరూ అనుకున్నారు. కానీ బాలయ్యతో బోయపాటి అఖండ 2 ప్లాన్ చేస్తున్నట్లు ఈ సినిమాకు అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలు వైరల్ అవుతునే మరో క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది. బోయపాటి శ్రీను, అల్లు అరవింద్‌ల కాంబోలో వచ్చే ప్రాజెక్ట్‌లో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటించనున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక లైగర్ వంటి భారీ డిజస్టార్ తర్వాత క్లాస్ సినిమాలు చేసుకుంటూ వెళుతున్న విజయ్ మరోసారి మాస్ ఇమేజ్ కోసం బోయపాటితో చేతులు కలుపుతాడా లేదా అనేది త్వరలోనే చూడాలి.

# మణిరత్నం నన్ను చూడగానే మేకప్ తీసేయమన్నాడు




బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్ మనీషా కొయిరాలా ప్రీతి జింటా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'దిల్ సే' ఈ సినిమాకు కోలీవుడ్ స్టార్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమాతోనే ప్రీతి జింటా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా విషయాలను గుర్తు చేసుకుంటూ.. 26 ఏండ్ల తర్వాత ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోను 'దిల్ సే' మూవీ సెట్‌లో మొదటి రోజు తీశారు. ఈ సినిమాలో అవకాశం రాగానే మణిరత్నం సర్, షారుఖ్ ఖాన్‌లతో పని చేయడానికి ఆత్రుతగా ఎదురు చూశా. మణి సార్ నన్ను ఫస్ట్ చూడగానే నా దగ్గరకి వచ్చి ముఖం కడుక్కొని రమ్మని నవ్వుతూ చెప్పారు. అయితే నేను జోక్ చేస్తున్నారనుకున్నా. సార్%ా% నా మేకప్ పోతుంది అన్నాను. నాకు కూడా కావలసింది అదే.. దయచేసి మీ ముఖం కడుక్కోండి అన్నాడు. దీంతో మేకప్ తీసేశాను. ఆ తర్వాత తీసిన క్లోజప్ షాట్ అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటో నా తొలి సన్నివేశంలోనిది. ఇంత అందమైన ఫొటో తీసిన మా ఫొటోగ్రఫీ డైరెక్టర్ సంతోష్ శివన్‌కు ధన్యవాదాలు అంటూ ప్రీతి జింటా రాసుకోచ్చింది. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# పవర్‌ఫుల్ పాత్రలో కీర్తి సురేశ్



కోలీవుడ్ హీరో జయంరవి, కీర్తి సురేశ్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన తాజా చిత్రం సైరెన్. హొమ్ మూవీ మేకర్స్ పతాకంపై సుజాత విజయకుమార్ నిర్మించిన ఈ చిత్రం ద్వారా ఆంథోని భాగ్యరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతాన్ని అందించిన సైరన్ చిత్రం ఈనెల 16న తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ చైన్నైలోని పీవీపీ స్టూడియోలో ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో జయంరవి మాట్లాడుతూ.. తాము సమష్టిగా శ్రమించిన సైరన్ చిత్రం విడుదలకు సిద్ధమవుతోందని చెప్పారు. దర్శకుడు ఆంథోని భాగ్యరాజ్ చిత్రాన్ని చాలా బాగా తెరకెక్కించారని.. ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. కీర్తీసురేశ్ చాలా బలమైన పాత్రను అద్భుతంగా చేశారని అభినందించారు. తాను ఇందులో రెండు డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించానని.. ఈ చిత్రం పిల్లలు నుంచి పెద్దల వరకు అందరినీ అలరిస్తుందనే నమ్మకాన్ని జయంరవి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్మాత సుజాత విజయకుమార్ మాట్లాడుతూ.. అంబులెన్స్ సైరన్‌కు, పోలీస్ సైరన్‌కు మధ్య జరిగే పోరాటమే ఈ చిత్రమని అన్నారు. జయంరవి కథానాయకుడిగా సైరన్ చిత్రాన్ని నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన తన అల్లుడు అని చెప్పడం కాదు కానీ.. చాలా అద్భుతంగా నటించారని అన్నారు. కీర్తీసురేశ్ ఈ చిత్రంలో పోలీసు అధికారిగా పవర్‌ఫుల్ పాత్రను జయంరవికి ధీటుగా నటించారని ప్రశంసించారు. అనుపమ పరమేశ్వరన్ కూడా చాలా చక్కగా చేశారని చెప్పారు. దర్శకుడు తనకు చెప్పిన కథ వేరు.. జయంరవికి చెప్పి చేసిన సైరన్ చిత్ర కథ వేరని ఆమె అన్నారు. కాగా.. ఈ చిత్రంలో సముద్రఖని, అళగర్ పెరుమాళ్ ముఖ్యపాత్రలు పోషించారు.



# తండ్రి పోయాడనుకుంటే కొడుకొచ్చాడు..

## 'యాత్ర 2' నుంచి డిలీటెడ్ సీన్ రిలీజ్

ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి నిజ జీవితంలో చోటుచేసుకున్న ఘటనల ఆధారంగా వచ్చిన తాజా చిత్రం యాత్ర 2 . 2019లో వచ్చిన యాత్ర సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం వచ్చింది. ఈ సినిమాలో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పాత్రలో మలయాళ నటుడు మమ్ముట్టి నటిస్తుండగా.. సీఎం జగన్మోహన్ రెడ్డి పాత్రలో కోలీవుడ్ యాక్టర్ జీవా నటించాడు. మహి వి రాఘవ్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం తాజాగా ఫిబ్రవరి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా చూసిన అభిమానులు చాలా క్లీన్‌గా ఉందని జగన్ పాత్రలో జీవా జీవించేశాడని చెబుతున్నారు. ఇక సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ డిలీటెడ్ సీన్ రిలీజ్ చేశారు. ఇక ఈ సీన్‌లో ఏపీ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి మరణాంతరం ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకున్న రాజకీయాలు, జగన్‌ను సీఎం చేయమని ఎమ్మెల్యేలు అంతా అధిష్టానంకు లేఖలు రాయడం, మరోవైపు ప్రతిపక్ష నాయకులు సీఎం జగన్‌పై బురద చల్లాలని చూడడం ఈ వీడియోలో చూడవచ్చు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com